క్లుప్తంగా

బీసీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

కోట: కోటలోని బీసీ బాలుర గురుకుల కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నారాయణ రావు సోమవారం తెలిపారు. ఎంపీసీ 60, బైపీసీ 40, సీఈసీ 40, ఎంఈసీ 40 సీట్లు ఉన్నట్లు చెప్పారు. మే 18వ తేదీలోగా అప్లికేషన్‌లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలన్నారు. మే 28న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని కోరారు.

నియోజకవర్గ స్థాయి సమావేశం నేడు

నాయుడుపేటటౌన్: సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన మంగళవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక సోమవారం తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం రాష్ట్రంలో కోటి గృహలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని కోరారు.

చేపల చెరువులకు వేలం



వేలం పాట నిర్వహిస్తున్న ఈఓపీఆర్‌డీ

చిల్లకూరు: వేళ్లపాళెం పంచాయతీ పరిధిలోని చెరువులకు సోమవారం వేలం పాట నిర్వహించారు. చేడిమాలకు చెందిన బండి వంశీ రూ.95వేలకు దక్కించుకున్నారు. అనంతరం ఈఓపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి పల్లవి, సర్పంచ్ రావుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్కరపాకలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



దొరవారిసత్రం: అక్కరపాక గ్రామంలో సోమవారం డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పక్షుల కేంద్రంలో నేచర్ క్యాంప్



విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఫారెస్టు అధికారులు

దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో సోమవారం స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులకు నేచర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట సబ్ డివిజన్ డీఎఫ్‌ఓ శామ్యూల్ మాట్లాడుతూ.. పర్యావరణానికి ఎంతో ప్రమాదకరమైన ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలన్నారు. దీపావలి సమయంలో టపాసులు, బాణాసంచా పేల్చడంతో వాతవరణం దెబ్బతింటుందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజుకి ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు. అడువులు, జంతువులు, పక్షులను రక్షించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఓ వరప్రసాద్, ఫారెస్టు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఓజిలి: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి అన్నారు. భట్లకనుపూరు పంచాయితీలోని దేవునికండ్రిగ, దొడ్లమిట్ట, ఎస్సీ కాలనీల్లో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎందరికో ఆర్థిక భరోసా ఇస్తోందన్నారు. సర్పంచ్ యనమల ఉమామహేశ్వరి, నాయకులు గురవయ్య పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం



సైదాపురంలో..



కలువాయి: సర్పంచ్‌లతో అధికారులు, ప్రజాప్రతినిధులు



కోటలో..

- ఉత్తమ పంచాయతీలకు అవార్డులు
- సర్పంచ్‌లకు సన్మానం

గూడూరురూరల్: పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఆయా పంచాయతీల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గూడూరు ఎంపీడీఓ వెంకటేశ్వర రావు, సర్పంచ్ సంపూర్ణమ్మ ఆధ్వర్యంలో రామలింగాపురంలో గ్రామ సభను నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కేసీఎన్‌గుంటలో సర్పంచ్ దేవసేన అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పంచాయతీలో అభివృద్ధి పనులపై చర్చించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

సైదాపురం: ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో ప్రతిభ చూపిన అధికారులను సన్మానించారు. అలాగే 10 మంది ఉత్తమ సర్పంచ్‌లను సత్కరించారు.

పెళ్లకూరు: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. సర్పంచ్‌లను ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్‌బాబు, డీటీ శ్రీనివాసులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాపూరు: మండలంలోని రాపూరు, గోనుపల్లి, ఆకలివలస, సంక్రాంతిపల్లి, సిద్ధవరం, గుండవోలు, ఏపూరును ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైనట్లు ఎంపీడీఓ వీర్రాజులు తెలిపారు. అలాగే పంగిలి పంచాయితీ జిల్లా స్థాయిలో అవార్డు పొందినట్లు చెప్పారు. తహసీల్దార్ సుభాషిణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

దక్కిలి: మండలంలోని దక్కిలి, చాపలపల్లి, శ్రీపురం సర్పంచ్‌లు వేమక్క, కలిమిలి రజని, నక్కా పెంచలరత్నమ్మలను సన్మానించారు. ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓజిలి: కురుగొండ, కొండవల్లిపాడు, ఓజిలి, రాచపాళెం, ఆర్మేనిపాడు, పెదపరియ, పున్నేపల్లి, అత్తివరం, భట్లకనుపూరు పంచాయతీల సర్పంచ్‌లు శ్రీలక్ష్మి, ప్రభాకర్‌రాజు, గోవిందయ్య, శారద, పోలయ్య, శేషమ్మ, రమణయ్య, ఉమామహేశ్వరీలను ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా, మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, అరవభూమి రాజారెడ్డి, రఘురామరాజు పాల్గొన్నారు.

చిట్టమూరు: ఎంపీడీఓ కార్యాలయంలో పెళ్లకూరు, ఎల్లసిరి సర్పంచ్‌లు కామిరెడ్డి సురేఖ, కవిత, తాడిమేడు పంచాయతీ కార్యదర్శి శంకర్‌ను సత్కరించారు. వైఎస్ ఎంపీపీ బీవీ రమణయ్య, ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్, ఎస్‌ఐ లక్ష్మి భవాని పాల్గొన్నారు.

కోట: మండలంలో ఉత్తమ పనితీరు కనబరిచిన తొమ్మిది మంది పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లను ఎంపీపీ దాసరి అంజమ్మ, ఎంపీడీఓ భవానీ సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈఓపీఆర్డీ కిరణ్ పాల్గొన్నారు.

చిల్లకూరు: తిమ్మనగారిపాళెం గ్రామంలో సర్పంచ్ గిద్దలూరు సుమలత ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్‌లను సత్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విష్ణు చిరంజీవి చేతుల మీదుగా 30 మంది సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డులు

కలువాయి: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలువాయి మండలంలో ఎంపిక చేసిన పంచాయతీలకు సోమవారం అవార్డులు అందజేశారు. ఉయ్యాలపల్లి, తోపుగుంట, కుల్లూరు, మాదన్నగారిపల్లి, చింతలపాళెం, చినగోపవరం, దాచూరు, బాలాజీరావుపేట, బద్దెవోలు, దాచూరు, తెలుగురాయపురం పంచాయతీలకు ఈ అవార్డులను అందజేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు. ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, ఈఓపీఆర్‌డీ నారాయణ పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండలం పరిధిలోని 11 పంచాయతీలు వివిధ విభాగాల్లో ఎన్నికయ్యాయి. ఎంపీడీఓ కార్యాలయంలో అక్కరపాక, పోలిరెడ్డిపాళెం, తనియాలి, వేణుంబాకం, ఏకొల్లు, ఆనేపూడి, ఉచ్చూరు, బూదూరు, వెదురుపట్టు, తొగరాముడి, పూలతోట సర్పంచ్‌లకు అవార్డులు ప్రదానం చేసి సన్మానించారు. పోలిరెడ్డిపాళెం పంచాయతీకి ఆరు విభాగాల్లో అవార్డులు వచ్చాయి.



చిల్లకూరు: ఎంపీడీఓను సత్కరిస్తున్న కార్యదర్శులు

వాకాడు: నిడిగుర్తి సర్పంచ్ మల్లావు నాగరాజు కలెక్టర్ నుంచి సన్మానం అందుకున్నారు. మిగిలిన 18 మంది సర్పంచ్‌లను వాకాడు జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఎంపీడీఓ గోపీనాథ్ ఆయా గ్రామాల్లో సత్కరించారు.

వెంకటగిరిరూరల్: మండలంలోని జంగాలపల్లి, కుర్జాగుంట, యాతలూరు, చింతగుంట సర్పంచ్‌లు జిల్లా స్థాయి ఉత్తమ సర్పంచ్‌లుగా ఎంపికయ్యారు. వారిని ఎంపీపీ తనుజారెడ్డి అభినందించారు.



రాపూరు: ప్రశంసా పత్రాలు అందుకున్న సర్పంచ్‌లు



దక్కిలి సర్పంచ్ వేమక్కకు సత్కారం



దొరవారిసత్రంలో..



ఓజిలి: పున్నేపల్లి సర్పంచ్ శేషమ్మ



చిట్టమూరు: సర్పంచ్‌లను సత్కరిస్తున్న అధికారులు

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

- ఆర్డీఓ కిరణ్‌కుమార్

గూడూరు: స్పందనలో వచ్చే అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నట్లు ఆర్డీఓ కిరణ్‌కుమార్ అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఆర్డీఓ కిరణ్‌కుమార్‌కు డివిజన్ పరిధిలోని పలువులు వినతిపత్రాలు సమర్పించారు. బాలాయపల్లి మండలం అంబలపూడి గ్రామానికి చెందిన కొందరు దళితులు అనాదీనం భూమిని చదును చేసుకుంటుండగా, అగ్ర కులాలవారు కేసులు పెట్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై గతంలో కూడా ఫిర్యాదు చేసినా కిందిస్థాయి అధికారుల్లో స్పందన కరువైందని గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకుడు జోగి శివకుమార్, ఆటో కార్మిక సంఘం నేత రమణయ్య ఆర్డీఓ దృష్టికి తీసుకొచ్చారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

నేదురుమల్లిపై ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాపూరు: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఎస్సీ వ్యతిరేకని ఆరోపించడం సరికాదని ఆ పార్టీ రాపూరు మండల నాయకులు పేర్కొన్నారు. సంక్రాంతిపల్లి సమీపంలోని పాపకన్ను మధురెడ్డి అతిథిగృహంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాపూరు వైస్ ఎంపీపీ మరుగుదొడ్డి గదికి తాళం వేయడం అక్కడి అధికారుల పొరపాటై ఉండవచ్చన్నారు. దీనిని వైఎస్సార్‌సీపీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తన వర్గం చేత రాజకీయం చేయిస్తున్నారని ఆరోపించారు. నేదురుమల్లి కుటుంబం జిల్లాలో అనేక ఎస్సీ కుటుంబాలకు రాజకీయ ఎదుగుదలకు కృషి చేసిందని తెలిపారు. దళిత మహిళను అవమానించారని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. దళిత మహిళను అడ్డం పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేసిన వారిపై పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, బత్తిన పట్టాభిరామిరెడ్డి, నెల్లూరు రవీంద్రారెడ్డి, దందోలు నారాయణరెడ్డి, జయమ్మ, ప్రసన్న, మధురెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీగా కాదలూరు

తడ: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 9 విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన 27 పంచాయతీలకు అవార్డులు ప్రకటించగా అందులో కాదలూరు పంచాయతీ «పరిశుభ్రమైన హరిత గ్రామ పంచాయతీ» విభాగంలో ప్రథమ స్థానం లభించింది. సోమవారం తాడేపల్లి గూడెంలోని రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సూర్యకుమారి చేతుల మీదుగా సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ గౌరవ సత్కారంతోపాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో పరిశుభ్రత కలిగిన హరిత గ్రామంగా గుర్తింపు పొందడం ఎంతో సంతోషంగా ఉందని మస్తానమ్మ అన్నారు. పరిశుభ్రత, పచ్చదనం మెరుగుపడడానికి పంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు కలిసికట్టుగా అందరికీ అవగాహ కల్పించడం ద్వారా సాధ్యమైందని తెలిపారు. గ్రామ ప్రజలు సైతం సంపూర్ణంగా సహకరించి సూచనలకు అనుగుణంగా నడవం వల్లే ఈ అవార్డు సొంతమైందన్నారు. తన కుమారుడు ఎమ్మెల్యే సంజీవయ్య, మరో కుమారుడు విజయ్ నిరంతరం కృషి చేశారన్నారు. అలాగే తడ పంచాయతీ సామాజిక భద్రత కలిగిన పంచాయతీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచ్ ఆర్మ్యగం ప్రశంసాపత్రం అందుకున్నారు.



పంచాయతీరాజ్ కమిషనర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న సర్పంచ్ మస్తానమ్మ

మెగా పీపుల్స్ సర్వేతో ప్రతిపక్షాల్లో వణుకు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు శంకరరెడ్డి, ఢిల్లీబాబు

వెంకటగిరి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ద్వారా చేపట్టిన మెగా పీపుల్స్ సర్వేకు వస్తున్న అపూర్వ స్పందన చూస్తున్న ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుడుతోందని ఆర్టీసీ రీజనల్ మాజీ చైర్మన్ చెలికం శంకరరెడ్డి అన్నారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం ముఖ్యమంత్రిదని తెలిపారు. పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ మాట్లాడుతూ.. టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. జగనన్నకు ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, వెంకటగిరి సొసైటీ అధ్యక్షుడు కాల్తీరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులిప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులురెడ్డి, పెంచలయ్య పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



వెంకటరమణారెడ్డి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలం భైరవరం పీఏసీఎస్ అధ్యక్షునిగా వేమూరు వెంకటరమణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రైతులను, అధికారులను సమన్వయం చేసుకుంటూ సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు చెప్పారు. నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సొసైటీ డైరెక్టర్‌గా పుల్లూరు రమేష్‌బాబు బాధ్యతలు స్వీకరించారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండల పరిధిలోని జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ స్వరూపరాణి పేర్కొన్నారు. బాలాయపల్లి సచివాలయంలో పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ డీఏ జహీర్‌ఉద్దీన్ అహ్మద్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పూడిలో నివాసాలకు అనుమతివ్వండి



నిరసన తెలుపుతున్న ఇరకం గ్రామస్తులు

తడ: పులికాట్ సరస్సులో చేపల వేటనే నమ్ముకుని జీవిస్తున్న తమకు ప్రస్తుతం పులికాట్ పరిస్థితుల వల్ల వేటకు అనువైన వాతావరణం లేదని.. పూడి గ్రామంలో నివాసాలకు అనుమతి ఇవ్వాలని ఇరకం జాలర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పూడి గ్రామంలో స్థలం కేటాయించి, ఇళ్లు కట్టివ్వాలని కోరారు.

ప్రత్యేక పూజలు

దక్కిలి: మండలంలోని వెంబులూరు పంచాయతీలో వెలసిన ఆదిలక్ష్మీ సమేత యోగ నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. మూడో రోజైన సోమవారం రాత్రి గరుడ సేవ నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు విజయ్‌కుమార్, సుబ్బారావు తెలిపారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



జగనన్న గోరుముద్ద తనిఖీ చేస్తున్న ఎంఈఓ

దక్కిలి: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక దక్కిలి పంచాయతీలోని కందలవారిపల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. వివిధ రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం మనబడి నాడు–నేడు కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయకాలు ఉప్పలూరి పరిశికుమారి, ఉపాధ్యాయురాలు తోట జ్యోతి ఉన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు



కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ, కౌన్సిలర్లు

–మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ

వెంకటగిరి: మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కౌన్సిలర్‌లు తమ దృష్టికి వచ్చిన ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అర్జీల రూపంలో అందజేస్తే కమిషనర్, మున్సిపల్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్ ఏ శంకరయ్య మాట్లాడుతూ.. ఏఎంసీ గోడౌన్ సమీపంలో ప్రజాప్రయోజనాల కోసం ఉంచిన రూ.కోటి విలువైన స్థలంలో భవనాలు నిర్మిస్తుంటే టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. కౌన్సిలర్ నారిశేఖర్ మాట్లాడుతూ.. భ్రమరాంబ సెంటర్‌లో పోలేరమ్మ ఆలయానికి చెందిన స్థలం, క్రాస్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని ఆరోపించారు. కౌన్సిలర్ దొంతు శారద మాట్లాడుతూ.. మున్సిపల్ కౌన్సిల్ అజెండాలో పెట్టిన పనులనే మళ్లీ మళ్లీ పెట్టడం ఏంటని, వాటిని పూర్తి చేశారా లేదా పరిశీలించాలని కమిషనర్‌ను కోరారు. అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం అయితే కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ప్రశంసలు

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బీవీ రామయ్య పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ వెంకటగిరిగా తీర్చిదిద్దుతున్నారని కౌన్సిలర్‌లు ప్రశంసించారు. జగనన్న కాలనీలో మౌలిక వసతులపై దృష్టి సారించాలని పలువురు కౌన్సిలర్‌లు కోరారు. అజెండాలో చేర్చిన ఓ అసెస్‌మెంట్ తొలగింపు అంశంపై వైస్ ఛైర్మన్ ఎస్ బాలయ్య, కౌన్సిలర్ ఎన్ శేఖర్ మధ్య వాగ్వివాదం జరిగింది. ఆ అంశం పొరపాటున అజెండాలో చేర్చామని కమిషనర్ చెప్పడంతో సద్దుమణిగింది. పలు అంశాలపై కౌన్సిలర్‌లు మాట్లాడారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

చిల్లకూరు: మండలంలో భూసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టా ఇవ్వాలని పలు గ్రామాలకు ప్రజలు కోరారు. ఓడూరు ప్రాంతంలోని భూములకు గతంలో పట్టాలు ఇచ్చారని.. అయితే ఇప్పటి వరకు వాటికి హద్దులు చూపకపోవడంతో భూమి ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. బుధవారం సర్వేయర్‌ను పంపి భూములను పరిశీలిస్తామని తహసీల్దార్ తెలిపారు. మండలంలో ఒకవైపు కోస్టల్ కారిడార్, మరోవైపు ఆరులైన్ల రహదారికి భూసేకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. కార్యాలయంలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశామన్నారు.

విద్యార్థులకు భోజన ప్యాకెట్లు పంపిణీ



భోజన ప్యాకెట్లు అందజేస్తున్న శేషురెడ్డి

చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం, చిట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మధ్యాహ్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత దువ్వూరు శేషురెడ్డి భోజన ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. వివేకానంద చారిటబుల్ ట్రస్టు సహకారంతో చెన్నైకు చెందిన బాలు, భాస్కర్ ఆర్థిక సాయంతో వీటిని పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్ విద్యా సంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి, ట్రస్టు చైర్మన్ రహంతుల్లా, శ్రీనివాసులు, పాఠశాల హెచ్‌ఎం మీనాకుమారి, లింగారెడ్డి మధురెడ్డి పాల్గొన్నారు.